అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

క్రోసూరు, ఆగస్టు 17 (ప్రభా న్యూస్) : భారతీయ సంస్కృతికి నిదర్శనంగా కుటుంబ బాంధవ్యాల్లోని మాధుర్యానికి చిహ్నం ఈ పండుగ. ఆధునికయుగంలో సోదర ప్రేమ పటిష్ట తకు దోహదపడుతోంది. సమాజంలో సంస్కృతి, సంప్రదాయాలకు నష్టం వాటిల్లినప్పుడు పరస్పరం రక్ష కులుగా నిలవడానికి ఉపకరించేదే రక్షా బంధన్. అన్నా చెల్లెళ్ల ప్రేమకు ప్రతీక సంప్రదాయ విలువలకు ప్రతిరూపం రేపు రాఖీ పౌర్ణమి

మొదట్లో రాఖీ పండుగను హిందువు, సిక్కులు మాత్రమే జరుపుకునేవారు. అమ్మాయిలు తమ సొంత అన్నదమ్ములకు మా త్రమే రాఖీ కట్టేవారు. ఈ సంప్రదాయం అన్ని మతాలకు పాకింది. తమ ఇష్టానుబట్టి అన్నద మ్ముల వరుసయ్యే వారికి రాఖా కడుతున్నారు. బంధుమిత్రుల పిల్లలు, పక్కంటి

అన్నకి రాఖీ కడుతున్న చెల్లెలు(ఫైల్)

స్నేహితులు ఇలా ఎవరికైనా రాఖీ కడుతున్నారు.

శ్రావణ పౌర్ణమి చాలా దైవ శక్తులతో కూడిన తిధి. ఈ రోజున దేవతారాధన, జపం, పారాయణం చేస్తే మంచి ఫలితా లను ఇస్తాయని ప్రజల నమ్మకం.

పూర్వకాలంలో రక్షాబంధనాన్ని పూజాస్థలంలోపె ట్టి పురోహితుడితో మణికట్టుకు కట్టించుకునేవారు. ఈ రక్ష కట్టించు కోవడం ఏడాది అంతా దుష్టశక్తులు దరిచే రవని పూర్వికులు చెబుతున్నారు. రాఖీపౌర్ణమిని పురస్కరించు కుని పలు దుకాణాలలో రంగు రంగుల రాఖీలను విక్రయిస్తు కన్నారు.

దేశంలోని అనేక ప్రాంతాల్లో ఈ రాఖీ పౌర్ణమి జరుపు కుంటారు. ఇదే పండుగను నేపాల్లో జనామ్ పూర్ణిమగా జరుపుకుంటారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ఉపకర్మన్ పేరుతో, మహా రాష్ట్ర గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలలో సరిమాల్ పూర్ణిమ అని పిలుస్తారు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, చత్తీసఘడ్ రాష్ట్రాలలో కజారి పూర్ణిమ గా పాటిస్తారు.

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

గుండాల ఆంజనేయులు(ఫైల్)

గురజాల ఆగస్టు 17 (ప్రభ న్యూస్) మండలం తేలుకుట్ల గ్రామంలో అప్పుల బాధలు భరించలేక యువ కౌలురైతు బావిలోదూకి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది పోలీసుల వివరాల ప్రకారం తేలుకుట్ల గ్రామానికి చెందిన గుండాల ఆంజనేయులు (24) గ్రామంలోని రైతులదగ్గర 6, ఎకరాలను కౌలుకు తీసుకుని గతేడాది పత్తి, మిరప పంటలు సాగుచేశారు. పంటపెట్టుబడికింద రూ. 9లక్షలు పెట్టారు. అయితే పంట సాగు దెబ్బతిన డంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియని పరిస్థితిలో శనివారం ఉదయం ఎవరూలేని సమయంలో బావిలో దూకాడు. గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించడంతో వైద్యులు అప్పటికే మృతిచెందినట్లుగా నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు గా పేర్కొన్నారు. మృతునికి భార్య కుమారుడు వున్నారు.

తల్లీ కూతుళ్ల అదృశ్యంపై కేసు నమోదు

రెంటచింతల, ఆగస్టు 17 (ప్రభన్యూస్) : మండల కేంద్రమైన రెంటచింతలలో తల్లీ కూతురు అదృశ్యంపై శనివారం పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైనట్లు ఎస్‌ఐ నాగార్జున తెలిపారు. రెంటచిం తలకు చెందిన శ్రీరామదాసు రాజబాబు, కల్యాణిలు భార్యాభర్తలు. కొంతకాలంగా మనస్పర్థలు ఏర్పడడంతో శుక్రవారం బయటకు వెళ్లి వస్తానని చెప్పి నాలుగేళ్ల తన కుమార్తె వాగ్దేవిని తీసు కొని కల్యాణి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. భర్త రాజబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చెప్పారు.

వైద్యులపై దాడులు జరగకుండా చర్యలు చేపట్టాలి

సబ్‌కలక్టర్ ప్రశాంత్‌జైన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఐఎంఏ వైద్యులు

తెనాలి, ఆగస్టు 17 ప్రభా న్యూస్: కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఐఎంఏ తెనాలి శాఖ వైద్యులు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. శనివారం వైద్యులు ఉదయకాలంలో వైద్య సేవలను విడనాడారు. ఆమేరకు ఐఎంఏ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ఫ్లకార్డుల ప్రదర్శనతో నిరసన ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్ కు వినతి ప త్రం అందించారు. ఐఎంఏ తెనాలి శాఖ అధ్యక్షురాలు డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ వైద్యులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. వైద్యులపైనే దాడులు జరిగితే ప్రజల ఆరోగ్యాలను కాపాడేది ఎవరని ప్రశ్నించారు. ఐఎంఏ వైద్యులు చేసిన నిరసన కార్యక్రమాలకు యువ క్రికెట్ అకాడమీ ప్రతినిధులు మద్దతు తెలిపారు. హాస్పిటల్స్ స్టాప్ అసోసియేషన్ తరపున ఉదయభాస్కర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో వైద్యులు ఉమా మహేశ్వరరావు, ఉప్పలపు పావని ప్రియాంక, హిమని, జీవనలత, పురుషోత్తమరావు, మస్తానమ్మ, సుబ్బారావు, అనిల్ కుమార్, శేషగిరిరావు, దక్షిణామూర్తి, శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కసుకుర్తి జన్మదిన వేడుకలు

గుంటూరు అర్బన్,ఆగస్టు 17 (ప్రభన్యూస్) : రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి హనుమంతరావు జన్మదిన వేడుకలు శనివారం ఉదయం టిడిపి కార్యకర్తలు,కసుకుర్తి అభిమానులసమక్షంలో వైభవంగా జరిగాయి.నగరంలోని కొన్ని ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. టిడిపి జోన్ 5 ఇన్చార్జి కోవెలమూడి రవీంద్ర(నాని)కార్యాలయం వద్ద ఉదయం కసుకుర్తి జన్మదిన కేకును కట్ చేశారు. కసుకుర్తి పోరాట పటిమ ప్రతి కార్యకర్తకి స్ఫూర్తి కావాలన్నారు .మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ పసుపుర్తి సేవలకు భవిష్యత్తులో తగిన గుర్తింపు లభించడం తధ్యమన్నారు.జిల్లా టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభిమాన సమక్షంలో కసుపుర్తి కేకును కట చేశారు. ఈ సందర్భంగా భారీ పూలమాలతో టిడిపి శ్రేణులు హనుమంతరావును సత్కరించాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పాల్గొని కసుకుర్తికి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ హనుమంతరావు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఆకాంక్షించారు.అనంతరం అరండల్ పేటలోని సర్ కూర్మా నాయుడు పాఠశాలలో

కేక్ కట్ చేస్తున్న కోవెలమూడి, మన్నవ, కసుకుర్తి తదితరులు

విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కసుకుర్తి మాట్లాడుతూ తన తుది శ్వాస వరకు టిడిపి కార్యకర్తగానే కొనసాగుతానన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ లాల్ వజీర్,మాజీ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ మద్దిరాల మ్యాని, ముత్తినేని రాజేష్,పోపూరి నరేంద్ర,పార్టీ కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

వట్టిచెరుకూరు, ఆగస్టు 17, ప్రభన్యూస్ : కలకత్తాలో వైద్య విద్యార్థిని పై దాడి కఠినంగా శిక్షించాలని కోరుతూ మండల కేంద్రంలో శనివారం వట్టిచెరుకూరు, ముట్లూరు, కాట్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ.. విద్యార్థిని పై దాడిని ఖండిస్తూ,

వైద్యులపై దాడులు జరగకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలనిన్నారు. కార్యక్రమంలో వైద్యులు శివాని, యూనికామెర్సి, అనూష,సుచిత్ర, హెచ్ ఎస్ వెంకటరెడ్డి, మార్టిన్ గాంధీ, ఆదిలక్ష్మి, ఎంపిహెచ్ఎస్ రమణ, బ్రహ్మానందం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రెంటచింతల : స్థానిక పీహెచ్సీ వైద్యాధికారులు శనివారం గ్రామ లో నిరసన ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశంలో మహిళలపై అత్యాచా రాలు, హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

మహిళా రక్షణ చట్టం తీసుకురావా లన్నారు. ఇటు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడా లన్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థినికి అండగా నిలవాల న్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కృష్ణారెడ్డి, ప్రదీప క్కుమార్, రమాదేవి, హేమ, సూపర్ వైజర్ కోటేశ్వర రావు, అంజనేయులు నిర్మలా, సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తుల అరెస్టు

గుంటూరు ఈస్ట్ క్రైమ్, ఆగస్టు 17 (ప్రభ న్యూస్) పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జూన్ 17వ తేదీన జరిగిన యాదవ బజారుకు చెందిన పసుపులేటి నాగేశ్వరరావు పై ఆర్టీసీ కాలనీకి చెందిన కట్టా నవీన్, సాయి అనే ఇరువురి వ్యక్తులు కత్తిరితో దాడి చేసి గాయపరిచారు, శనివారం పాత గుంటూరు పోలీసులు ఇరువురి వ్యక్తులను అరెస్టు చేసి డిమాండ్ కు తరలించారు, కట్టా నవీన్, సాయి లకు 14 రోజులు రిమాండ్ విధించారు.

లింకు దస్తావేజు పోయినది

నా క్షయింటు గుంటూరు నిటీ, కన్నావారి తోట మెయిన్ రోడ్డు, డోరు నెం. 27-4-14 కాపురస్తుడు బదాకెరె బాబురావు గారి కుమారుడు బదాకెరె నాగరాజు గారి స్వాధీన పాక్కుభక్తములలో గల ఆస్తి గుంటూరు గ్రామ దీ.నెం.677/21 ఛ.గ.223.4/9 లు, గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో దీ.29-05-2006వ తేదీన రిజిస్టర్ కాబడిన 7170 /2006వ సంఖ్యగా సంబంధించిన లింకు దస్తావేజు నెం. 804/1985, నా క్షయింటు 09-08-2024వ వ్యక్తిగత నిమిత్తం మీద తెకెసి కాలేజీ రోడ్డు నుండి గుంటూరు ఆర్టీవో ఆఫీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో నదరు లింకు దస్తావేజు 804/1985 పోయినది.

ఇట్లు
దాసరి ఉమామహేశ్వరరావు,
అడ్వకేట్, సెల్: 9849767718

యూనియన్ బ్యాంక్ Union Bank of India అగ్రికల్చరల్ మార్కెట్‌యార్డ్ బ్రాంచి, డి.నెం.162/సి,170, లీలా గాయత్రి కోల్డ్ స్టోరేజ్ ఆనుకొని, జి.టి. రోడ్, గుంటూరు.

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినగా దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణమ చెల్లించవలసిన కాలము గతించినందున, నరరు బంగారునగలు **ది.23-08-2024, శుక్రవారం సాయంత్రం గం॥ 4-00 లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరుమధ్య బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.23-08-2024 మధ్యాహ్నం 2.00 గంలలోపు తమ గుర్తింపుకార్డును చూపి రూ.5,000/-ఉ** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసిన హద్దా బకాయిల రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టర్త్యా తగురర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవర్తైనా మరణించియుండిన వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్రమ సంఖ్య	ఋణ ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాములలో
1	125216540002302	బొలి వెంకటరావు, తండ్రి: పరమేశ్వరరావు,19-7-238/4, ప్రత్తిపాటివారి పీథి,నంగిడిగుంట, గుంటూరు.	40

తేదీ: 17-08-2024, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అగ్రికల్చరల్ మార్కెట్‌యార్డ్ బ్రాంచి, గుంటూరు

TMB Tamilnad Mercantile Bank Ltd Be a step ahead in life U65110TN1921PLC001908 **తమిళనాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్**

గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం. 28-200, కె.ఎ.రోడ్డు, చిలకలూరిపేట - 522616

బంగారు నగల వేలం నోటీసు

ఖాతా నం.	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	చెల్లించవలసిన బకాయి (రూ.)	స్థూల/ నికర బరువు
3627003001168 20	అన్నపరెడ్డి చంద్రశేఖర్ ఇం.నెం.29-221/5, గుండయ్యతోట, చిలకలూరిపేట - 522616	తేది : 30.06.2024 నాటికి రూ.80,510.34	17.500గ్రా॥

వేలం తేది : 28-08-2024 సాయంత్రం .04.00లకు

పైన ఉదహరించిన బంగారు నగలపై అప్పులు తీసుకున్న ఖాతాదారులు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం పైన తెలిపిన తేదీన నందు మా చిలకలూరిపేట బ్రాంచ్ ఆవరణలో వేలం చేయబడును.

షరతులు, నిబంధనలు: 1) హెచ్చు పాటాదారుడు మొత్తం సొమ్ము అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 2) నగల బరువునకు నాణ్యతకు బ్యాంక్ వారి పూచీ ఏమాత్రం లేదు. 3) ఏ విధమైన కారణం చూపకనే వేలం ఖతలు మార్పుకొనుటకుగాని, వాయిదా వేయుటకుగాని, వేలం ఆపుటకుగాని, రద్దు చేయుటకుగాని బ్యాంక్ వారికి పూర్తి అధికారం కలదు. 4) ఈ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియవరినట్లు భావించగలరు. 5) అప్పు వసూలు నోటీసులు అందని వారి మరియు నోటీసులు తిరస్కరించిన వారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవచ్చును. 6) వేవరు ప్రకటన ఛార్జీలు అదనం. 7) ఈ వేలంలో పాల్గొనదలచినవారు తప్పక పాన్‌కార్డ్ మరియు అడ్రసు ప్రూఫికార్డుతో రావలెను.

తేది: 17-8-2024 ప్రదేశం: చిలకలూరిపేట — సం/- బ్రాంచి మేనేజర్, తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, చిలకలూరిపేట

గేదెల చోరీ ముఠాను పోలీసులకు పట్టించిన గ్రామస్తులు

కొల్లిపర, ఆగస్ట్ 17, ప్రభా న్యూస్: కొంతకాలంగా మండలంలో పశువులు దొంగతనాలు పెరిగిపోవడంతో పశువులు, కోళ్లు, మేకలు, గొర్రెలు పెంచుకునే యజమానులకు రాత్రి వేళల్లో కంటిమీద కునుకు లేకుండా పోయింది. మండల పరిధిలోని పాత బొమ్ము వానిపాలెం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి అజయ్ బాబు నివసిస్తున్న ఇంటికి ఆనుకొని ఉన్న పశువుల పాకలోకి ముగ్గురు దొంగలు ప్రవేశించిన సంఘటన మండలంలో కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం దుగ్గిరాల మండలంలోని ఈమని గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు శుక్రవారం అర్ధరాత్రి ఆటోలో పాత బొమ్ము వాని పాలెం నికి చేరుకొని పశువులను దొంగలిస్తున్నాడని తెలుసు కో వడంతో గ్రామస్తులను ఒక్కసారిగా అజయ్ బాబు మేల్కొల్పినాడు. నెమలి కంటి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి పారిపోయాడని వెల్లడించారు. తిప్పగుడిసె దేవదాసు, గాలి రామారావు లను నిర్బంధించి పోలీసులకు అప్పగించారని ఏఎస్ఐ పోతురాజు పేర్కొన్నారు. వెంకటేశ్వరరావు పై దుగ్గిరాల పోలీస్ స్టేషన్లో గుడిలో దొంగతనం కేసు నమోదు అయినట్లు తెలియ వచ్చింది. నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ పోతురాజు చెప్పారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్ మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్వబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **28.08.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	103942511718	చిమట ఏ కిరణ్	తండ్రి వెంకటేశ్వర్లు	డోర్ నెం.1-123, కొత్తలూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522646	24/05/2024	435537.84
జూబ్లీహిల్స్	103942511731	గోన శ్రీదేవి	తండ్రి అర్జునరావు	2-70-1, సుగ్గున లంక, చిలుమూరు, సుగ్గున లంక, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522301	25/05/2024	46289.31

వేలం తేది : 28.08.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్